బుధవారం 27, జనవరి 2010

వార్త



చెన్నై పోరూరులోని శ్రీరామచంద్రా విశ్వవిద్యాలయం వద్ద జరిగిన రిపబ్లిక్‌డే వేడుకలకు హాజరైన మలేషియా మంత్రి ఎ. కోహిలన్ పిళ్లేకు స్వాగతం చెబుతున్న వైస్‌ఛాన్సలర్ వి.ఆర్. వెంకటాచలం

# ఎస్ఆర్‌యు రిపబ్లిక్‌డే వేడుకల్లో మలేషియా మంత్రి

చెన్నై, జనవరి **26** ప్రభాతవార్త

పోరూరు శ్రీ రామచంద్రా యూనివర్సిటీలో మంగళవారం రిపబ్లిక్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మలేషియా విదేశాంగ సహాయ మంత్రి ఎ.కొహిలన్ పిళ్లై పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.రంగస్వామి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మలేషియా మంత్రి కొహిలన్ పిళ్లైను, చాన్సలర్ వి.ఆర్.వెంకటాచలం సత్కరించారు. ఇందులో డాక్టర్ రంగస్వామి మాట్లాడుతూ భారత దేశంలో విభిన్న భాషలు, మతాలు ఉన్నప్పటికీ అది శక్తిగా పరిగణించబడుతోందని , వీటిని అన్ని వేళలా పరిరక్షించుకోవాలని తెలిపారు.